కోనరావుపేట: మంగళ్లపల్లిలోని హనుమాన్ ఆలయంలోకి చేరిన వర్షపు నీరు

వేములవాడ రూరల్:హన్మాజీపేటలో ఈదురుగాలులకు లేచిపోయిన రేకులు

వేములవాడ రూరల్: బొల్లారంలో పడిపోయిన విద్యుత్ స్తంభం, కూలిన చెట్టు

అకాల వర్షం.. ఆగమాగం

అకాల వర్షం.. అన్నదాతను ఆగమాగం చేసింది. జిల్లా వ్యాప్తంగా మంగళ వారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షం రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. మామిడికాయలు నేలరాలగా, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పలు చోట్ల స్తంభాలు నేలవాలగా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల పిడుగుపాటుకు పశువులు మృతి చెందగా, అకాల వర్షంతో ఒకసారిగా వాతావరణం చల్లబడింది.
– వేములవాడ/వేములవాడ రూరల్/ ఇల్లంతకుంట/చందుర్తి/వీర్నపల్లి/ కోనరావుపేట, మే 7

- ఈదురుగాలులతో జిల్లా వ్యాప్తంగా వాన
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- నేలరాలిన మామిడికాయలు.. కరెంట్ స్తంభాలు
- విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడ రూరల్: కోనాయపల్లిలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యంపై టర్పాలిన్లు కప్పుతున్న అన్నదాతలు

వేములవాడలోని సాయిరక్షా దాబా వద్ద గల కొనుగోలు కేంద్రంలో గుడిసె వినోద్‌కు చెందిన ధాన్యం కొట్టుకుపోయింది. కేంద్రానికి 15రోజుల క్రితం ధాన్యం తీసుకువచ్చినా.. వడ్లు కొనలేదని మహిళా రైతు ఏదుల లక్ష్మి వాపోయారు. కొనుగోళ్లలో జాప్యంతోనే వడ్లు తడిసాయని ఆవేదన చెందారు. వేములవాడ రూరల్ మండలం బొల్లారంలో ఈదురుగాలులకు చెట్లు, స్తంభాలు నేలవాలాయి. హన్మాజీపేటలో పద్మ ఇంటి పైకప్పు, నాంపెల్లిలో రేగుల శేఖర్ ఇంటి రేకులు ఈదురు గాలులకు లేచిపోయాయి. వీర్నపల్లిలో వడగండ్లు పడ్డాయి. కోనరావుపేట మండలం వటిమల్లలో దాదె జలపతికి చెందిన పాడిగేదె పిడుగుపాటుకు మృతిచెందింది. రూ.80వేల వరకు నష్టపోయానని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు వాపోయారు. వేములవాడలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడగా, ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.

మోదీ సభా ప్రాంగణం జలమయం..

వేములవాడ, మే 7: ప్రధాని మోదీ వేములవాడ పర్యటనలో భాగంగా కోర్టు పక్కన గల మైదానంలో ఇప్పటికే ఏర్పాట్లు చేపట్టారు. ఈ క్రమంలో బుధవారం పట్టణంలో కురిసిన భారీ వర్షంతో టెంట్లు కూలిపోగా, విద్యుత్ దీపాలు పడిపోయాయి. సభా ప్రాంగణం జలమయమైంది. ఆలయ పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ చుట్టూ వరద చేరింది. కాగా, రాజన్న ఆలయ భక్తుల కోసం పార్కింగ్ స్థలంలో వేసిన చలువపందిళ్లు ఈదురుగాలులతో నేలకొరిగాయి.

కోనరావుపేట: వట్టిమల్లలో పిడుగుపాటు మృతిచెందిన గేదె

కోనరావుపేట: నాగారం గ్రామంలో నేలరాలిన మామిడికాయలు

వేములవాడ: పట్టణంలోని ప్రధాని మోదీ సభా స్థలం వద్ద భారీ వర్షంతో చేరిన వరద నీరు

కేసీఆర్ బస్సుయాత్రను సక్సెస్ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- కాంగ్రెస్ సర్కారు వైఫల్యంతోనే రాష్ట్రంలో కరువు
- మోదీ వేములవాడకు ₹వెయ్యి కోట్లు ఇవ్వాలి
- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

సిరిసిల్ల టౌన్, మే 7 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర ఈ నెల 10న సిరిసిల్లకు చేరుకుంటుందని, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి మాట్లాడారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, మోసాలతో పాలన సాగిస్తున్న కేంద్రంలోని బీజేపీ వైఫల్యాలను ఎండగట్టడానికి కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నెల 10న సాయంత్రం 4 గంటలకు బస్సు యాత్ర సిరిసిల్లలోని నేతన్నచౌక్‌కు చేరుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పడిన కరువు కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిందేనని విమర్శించారు. సిరిసిల్ల జిల్లా ప్రస్తుతం ఉన్న జిల్లాలను 17 జిల్లాలకు కుదిస్తామని సీఎం చెప్తున్నారని, ఇందులో భాగంగా సిరిసిల్లను కరీంనగర్ జిల్లాలో కలిపే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిన సమయం వచ్చిందని సూచించారు. తమిళనాడు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ గోదావరి జలాలను తమిళనాడుకు తెస్తామని ప్రకటించారని, బడే భాయ్ మోదీ చోటా భాయ్ రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణను ఎడారిగా మార్చే కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో నేతన్నలు ఆత్మగౌరవంతో బతికారని, కాంగ్రెస్ హయాంలో ఉపాధిలేక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. మోదీ పర్యటనను స్వాగతిస్తున్నామని, అయితే దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేసేందుకే వస్తున్నారని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి ₹వెయ్యి కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కేకే వ్యాఖ్యలు అర్థరహితం

ప్రజా క్షేత్రంలో నిత్యం ఓటమితో తీవ్ర అసహనంతో ఉన్న కేకే మహేందర్‌రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. జిల్లాను తనదైన శైలిలో అభివృద్ధి చేసిన నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. ప్రజల ఆలోచన తెలుసుకోవడం మహేందర్‌రెడ్డికి తెలియదన్నారు. ఎంపీ టికెట్ ఆయనకు అనుకూలమైన వ్యక్తికి రానందున లోక్‌సభ ఎన్నికలలో బీజేపీకి ఓటేయాలని అనుచరులతో ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కేటీఆర్ చేసిన అభివృద్ధి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కనిపిస్తుందన్నారు. ప్రజల గుండెల్లో ఆయనకు స్థిరమైన స్థానం ఉందని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలోనే సిరిసిల్ల నేతన్నల ఆత్మహత్యలు చూసి చలించిపోయిన కేసీఆర్ పద్మశాలీ సంక్షేమ నిధికి ₹50లక్షలు విరాళం అందజేశారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని ₹3వేల కోట్ల ఆర్డర్లు అందించి ఉపాధి కల్పించారన్నారు. సమావేశంలో జడ్పీ వైస్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్‌తుల ఉమ, నాయకులు ఒజ్జల అగ్గి రాములు, కుంబాల మల్లారెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, బూర తిరుపతి పాల్గొన్నారు.

మోదీ పర్యటనను అడ్డుకుంటాం

- ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిగంటి వేణుగోపాల్

సమావేశంలో మాట్లాడుతున్న ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

సిరిసిల్ల టౌన్, మే 7: వేములవాడ పట్టణంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను అడ్డుకుంటామని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిగంటి వేణుగోపాల్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మోదీ ప్రభు త్వం గత పదేండ్ల లో ధనవంతులకు ₹14 లక్షల కోట్లు రుణమాఫీ చేసిందని ఆరోపించారు. అంతేకాకుండా రైతులకు సంబంధించి ఒక్క పైసా మాఫీ చేయలేదన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. దేశ సంపద పం పిణీలో తీవ్ర అసమానతలకు మోదీ ప్రభు త్వ వైఫల్యమే కారణమన్నారు. ఏడాదికి రెం డు కోట్ల ఉద్యోగాలిస్తామన్న హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. ప్రతి ఒక్కరి ఖాతాలో ₹15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందో చెప్పాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుల బతుకులను దుర్భరం చేశారన్నారు. దేవుడి పేరుతో ఓట్లు అడిగే బీజేపీ.. వేములవాడ దేవస్థానానికి ఇన్నేండ్ల పాలనలో ఒక్క రూపాయి నిధులు ఎందుకు ఇవ్వలేదో చెప్పి ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. సమావేశంలో సాయి, చౌదారపు రాజు, దుబాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మా క్లయింట్లు అయిన 1) బండారి శ్రీనివాస్ తండ్రి నారాయణ మరియు 2) బండారి రేణుక భర్త శ్రీనివాస్, ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-5-85, పాతబస్టాండు దగ్గర, సిరిసిల్ల, జిల్లా రాజన్న సిరిసిల్ల గార్లు సిరిసిల్ల పట్టణములోని కరీంనగర్ రోడ్డు, ఇంటి నెం. 3-1-33/ఎ గల ఇంటికి దగ్గరలో ఉన్న స్థలం సర్వే నెం. 1532, విస్తీర్ణం 1641.43 చ॥గజాలు గల ఖాళీ స్థలం గల దానిని దూపతి గిరిధర్ తండ్రి గోవింద గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెంబరు 7508/2018 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి దస్తావేజు యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 743/2014 గలది పోయినదనని మా క్లయింట్లు బండారి శ్రీనివాస్ మరియు బండారి రేణుక గార్లు తెలిసినారు.

కావున ఇట్టి దస్తావేజు దొరికిన వారు పై చిరునామాలో గల నా క్లయింట్లకు గాని లేదా క్రింది చిరునామాలో గల వారికి అందజేయగలరు. మరియు ఇట్టి దస్తావేజులపై గాని, పై ప్రాపర్టీపై గాని ఎవరికైన అభ్యంతరాలు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారములతో 7 రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలియజేయగలరు. గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు చెల్లనేరవు.

తేది. 07-05-2024

ఇట్లు: సం/- **బండారి రవికుమార్ గౌడ్,** న్యాయవాది
ని॥ ఇంటి నెం. 2-5-129, అనంతనగర్, సిరిసిల్ల, జిల్లా. రాజన్న సిరిసిల్ల. సెల్. 9553302924.

ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

కోనరావుపేట: రామన్నపేటలో ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ వైస్‌పర్సన్ న్యాలకొండ అరుణ

బోయినపల్లి: కోరెంలో ఓటు అభ్యర్థిస్తున్న వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి

వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించండి

- కారు గుర్తుకే ఓటేసి.. పార్లమెంట్‌కు పంపుదాం
- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- అభివృద్ధిని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన

రుద్రంగి: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు

వేములవాడ, మే 7: బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కౌన్సిలర్ నిమ్మశెట్టివి జయ్ వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3, 11వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ నాయకులు వెంగళ శ్రీకాంత్‌గౌడ్, దుర్గేటి ప్రేమ్‌చారి, పిట్టల శేఖర్, వేణు, దేవేందర్, నవీన్, నరేశ్ ఉన్నారు.

ముస్తాబాద్, ఏప్రిల్ 7: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ అంజి రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, నాయకులు కల్వకుంట్ల గోపాల్‌రావు, విజయ రామారావు, కొమ్ము బాలయ్య, చీటి వెంకటనర్సింగరావు, సర్వర్‌పాషా, నర్సింహారెడ్డి, బత్తుల అంజయ్య, మల్లేశ్‌యాదవ్, రమేశ్‌రెడ్డి, గాడిచెర్ల దేవయ్య, దమ్మ రవీందర్‌రెడ్డి, అన్వర్, మల్లేశ్ యాదవ్, దబ్బెడ రేణుక, గాండ్ల సుమతి, సావిత్రి ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు.

బోయినపల్లి, మే 7: విలాసాగర్‌లో ఉపాధిహామీ కూలీలతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మండలాధ్యక్షుడు కొండయ్య, నాయకులు చెన్నాడి అమిత్‌కుమార్, జూలపల్లి అంజన్‌రావు, తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి, మే 7: పలు గ్రామాల్లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, నాయకులు ఎడ్ల సాగర్, సురేశ్‌నాయక్, దేవరాజు, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, మే 7: వినోద్‌కుమార్ గెలుపే లక్ష్యంగా సిరిసిల్లలో పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. విద్యానగర్‌లో నాయకులు, కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటేసి వినోద్‌కుమార్‌కు భారీ మెజార్టీ అందించాలని కోరారు.

బురిడీకొట్టించే వారిని నమ్మొద్దు: కొండూరి

ఎల్లారెడ్డిపేట, మే 7: దేవుడి, మతం పేరు చెప్పి బురిడీ కొట్టించే వారిని నమ్మవద్దని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం గొల్లపల్లిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి ప్రచారం చేశారు. పార్లమెంట్‌లో మన సమస్యలను లేవనెత్తి పరిష్కార మార్గం చూపే వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు కొండ రమేశ్‌గౌడ్, అందె సుభాష్, జబ్బార్, ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, రాగం ఎల్లయ్య, ఉన్నారు.

బీఆర్ఎస్‌కే పట్టంకట్టాలి: చల్మెడ

రుద్రంగి, మే7: కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కే పట్టం కట్టాలని నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో నాయకులు, మహిళలతో కలిసి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. ఎంపీగా బండి సంజయ్ ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఇక్కడ సెస్ మాజీ చెర్మన్ గుడూరి ప్రవీణ్, ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కంటె రెడ్డి, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేశ్, జమీలాబేగం, తలారి నర్సయ్య, దుబ్బ రవి, కర్ణవత్తుల దేవేందర్, బాబా, గొళ్లెం నర్సింగ్, కాదాసు లక్ష్మణ్, దయ్యాల నారాయణ, మరిగడ్డ సతీశ్, గెంటె ప్రశాంత్, పెద్దులు, గంగాధర్, మల్లేశం, మీసాల అజయ్ గంగారెడ్డి, నరేశ్, మోహన్ ఉన్నారు.

సైనికుల్లా పని చేయాలి: సిద్ధం వేణు

ఇల్లంతకుంట, మే 7: బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పిలుపునిచ్చారు. మండల కేంద్రంతోపాటు అనతారంలో బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నేతలు వెంకటేశం, రవి, సాదుల్, శంకర్, రఘు, నర్సయ్య, మహేశ్, దుర్గయ్య ఉన్నారు.

భారీ మెజార్టీ అందించండి: చిక్కాల

సిరిసిల్ల రూరల్, మే 7: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని చీర్లవంచ, చింతలఠాణా గ్రామాల్లో పార్టీ నేతలతో కలిసి సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండి జగన్, మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ అంజయ్య, నాయకులు కోడి అంతయ్య, జక్కుల రవీందర్, బియ్యాల కొండల్‌రావు, అంకారపు రవీందర్, అంకారపు అనిత, పడిగెల రాజు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, గంగు పరశురాములు, ఈసరి ఉమరాజు, కమలాకర్‌రావు, మాట్ల మధు, వేణుగోపాలరావు, ఉమ్మారెడ్డి సత్యనారయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనిల్‌గౌడ్, రామాగౌడ్ ఉన్నారు. అలాగే మున్సిపల్ విలీన గ్రామాల్లో కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, పాతూరి రాజిరెడ్డి, ఒగ్గు ఉమ, రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పోచవేని సత్య, పోచవేని ఎల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, ఎరవెల్లి వెంకటరమణారావు, బాలరాజు గౌడ్ విస్తృత ప్రచారం చేశారు.

వినోద్‌కే పట్టం కట్టండి: డాక్టర్ మాధవి

బోయినపల్లి, మే 7: ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వినోద్‌కుమార్‌కే మరోసారి పట్టం కట్టాలని ఆయన సతీమణి డాక్టర్ మాధవి కోరారు. మంగళవారం కోరెంలో మహిళా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో వినోద్‌కుమార్ కీలక పాత్ర పోషించి, రాష్ట్రం సిద్ధించడానికి ప్రత్యేక కృషి చేశారని చెప్పారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు, మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత, పీఏసీఎస్ చైర్మన్ కిషన్‌రెడ్డి, ఎంపీటీసీ మమత, నాయకులు రాజ్యలక్ష్మి, సృజన్‌రెడ్డి, ఆనంద్, ఆనంద్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీని నమ్మొద్దు: జడ్పీ చైర్‌పర్సన్

కోనరావుపేట, మే7: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మి మోసపోవద్దని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పిలుపునిచ్చారు. రామన్నపేటలో ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నర్సయ్య, న్యాలకొండ రాఘవరెడ్డి, సంతోష్, తదితరులు ఉన్నారు.

వేములవాడ: పట్టణంలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్: చీర్లవంచలో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

సిరిసిల్ల టౌన్/ఇల్లంతకుంట/ముస్తాబాద్: ఇంటింటా ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ముస్తాబాద్ ఎంపీపీ శరత్‌రావు, నాయకులు

ప్రజల పక్షాన కేసీఆర్

- బస్సు యాత్రతో కాంగ్రెస్‌లో గుబులు
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, మే 7: గత 23ఏండ్లుగా కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలుస్తున్నదని, పదిరోజులుగా అధినేత చేపట్టిన బస్సు యాత్రతో కాంగ్రెస్ ప్రభుత్వంలో గుబులు మొదలైందని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ వాయిదాలు పెట్టడంతగదన్నారు. కేసీఆర్ యాత్రతో వారిలో గుబులు మొదలై.. పంటలు చేతికివచ్చిన సమయాన ఇప్పుడు రైతుబంధు వేస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. షరతులు లేకుండా అందరికి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేస్తామనడం సరికాదన్నారు. పార్లమెంట్‌లో మన సమస్యలపై గళం విప్పాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. 2014లో బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అధికారం కోసం మళ్లీ ఓట్లు అడుగుతున్నారన్నారు. కరీంనగర్ ఎంపీగా వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, వెంకటి యాదవ్, గంద్యాడపు రాజు, లింగంయాదవ్, కమలాకర్‌రెడ్డి, వహీద్, గడ్డి హరీశ్, రాగిశెట్టి నారాయణ, కరువారి శంకర్, దేవేందర్, ఎగదండి స్వామి, సందీప్, రవి, శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌రావు, నవాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

కిడ్నాప్ కలకలం

ఇల్లంతకుంట, మే 7: మండల కేంద్రంలో మంగళవారం ఉదయం కిడ్నాప్ కలకలం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన లింగంపెల్లి రాంచరణ్ (14) వైశ్యభవన్ వద్ద ఆడుకుంటుండగా, ఇద్దరు వ్యక్తులు కారులో వచ్చి పాల కేంద్రం అడ్రస్ చూపించమని అడిగారు. ఈ క్రమంలో కారులో రాంచరణ్‌ను ఎక్కించుకుని అటుగా వెళ్లకుండా జంగంరెడ్డిపల్లి మీదుగా వెంకటాపూర్ వరకు తీసుకెళ్లారు. అక్కడ వారు ఫోన్ మాట్లాడుతుండగా, కారు డోర్ తీసుకుని రాంచరణ్ పరుగుపెట్టి ఇంటికి చేరుకున్నాడు. బాలుడు క్షేమంగా ఇంటికి చేరుకోవడంతో కిడ్నాప్ కలకలం ముగిసింది.

కొనుగోళ్లలో జాప్యంపై రైతుల ఆగ్రహం

చందుర్తి,మే 5: ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ చందుర్తిలోని సొసైటీ కార్యాలయం ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ నిర్వహిస్తుండగా, మిల్లర్లతో కుమ్మక్కై కొనుగోళ్లను నత్తనడకన సాగిస్తున్నారని వారు ఆరోపించారు. గన్నీ సంచుల కొరతతోపాటు తూకం వేసిన బస్తాలను తరలించడంలో జాప్యం చేస్తున్నారని వాపోయారు. ఓ వైపు అకాల వర్షాలు ముంచెత్తుతుండగా వేగవంతంగా కొనుగోలు చేయాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ శాతం తక్కువ ఉన్నా తూకం వేయడం లేదని తెలిపారు.

తడిసిన ధాన్యం కొంటాం: కలెక్టర్ అనురాగ్

కలెక్టరేట్, మే 7: అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని